## ఉత్తరభాగము.


| విషయము :— | పుట. |
|---|---|
| శ్రీరాముండు వసిష్ఠుఁడు చెప్పినప్రకారము యశ్వమేధయాగమునుఁ జేసి శత్రుఘ్నుని తోడుగాఁజేసి యధ్వరాశ్వమును వదలుట. | 91 |
| తపోవనమునుఁ బ్రవేశించిన యధ్వరాశ్వమును లవుఁడు బంధించుట. | 97 |
| మునికుమారులు వారింపఁగా లవుఁడు సమ్మతింపకుండుట. | 100 |
| శత్రుఘ్నునిసైనికులు లవుని నశ్వమునిమ్మని యడుగఁగా లవుఁడు యుద్ధమునకు సిద్ధపడుట. | 102 |
| లవుఁడు శత్రుఘ్నుని సైన్యమునుఁ జెండాడుట. | 104 |
| లవశత్రుఘ్నులయుద్ధము. | 111 |
| శత్రుఘ్నుఁడు నారాయణాస్త్రముచేత లవునిమూర్ఛిల్లఁజేయుట. | 115 |
| శత్రుఘ్నుఁడు లవునితో నయోధ్యకు మఱలుట. | 119 |
| జైమిని జనమేజయుని కోరికపైఁ గుశవృత్తాంతమునుఁ జెప్పుట. | 120 |
| మునికుమారులవలన లవునివృత్తాంతమంతయు నెఱింగి సీత పలుతెఱఁగుల వాపోవుట. | 121 |
| కుశుఁడు సీతవలన సర్వంబు నెఱిఁగి యామెయనుజ్ఞ వడసి కదనమునకుఁ గదలుట | 126 |
| కుశుని సమరగర్జనము; శత్రుఘ్నునిసైనికు లపశకునములఁగాంచుట. | 132 |
| కుశశత్రుఘ్నులయుద్ధము; శత్రుఘ్నపరాభవము. | 133 |
| శత్రుఘ్నుఁడు రణరంగమున మూర్ఛిల్లుటఁ దెలిసి శ్రీరాముఁడు లక్ష్మణునిఁ గదనమునకుఁ బంపుట. | 142 |
| అతిసంరంభమున లక్ష్మణసేనలు సమరరంగమునుఁ జొచ్చుట | 146 |
| సేనఁజూచి కుశుఁడు కలఁగుట; లవునిధైర్యోక్తులు. | 150 |
| లవుఁడు సూర్యునివలన దివ్యకార్ముకముఁ బడయుట; కుశలవులు లక్ష్మణసేనలఁ గవియుట. | 152 |
| లవుండు లక్ష్మణబలములఁ జెండాడి నేలఁగూల్చుట. | 155 |
| రణరంగమునఁ గుశునిఁగానక లవుండు చింతిల్లుట. | 161 |
| లవుండు రుధిరాక్షునితో భయంకరమగు యుద్ధముఁజేసి యతని నేలఁగూల్చుట. | 162 |
| లవుండు లక్ష్మణసేనలతో యుద్ధముఁజేయుట. | 170 |

నీకు[1] మాన్యుండగాన నిత్యుండనైతి
నా[2]కొక చనువిమ్ము నన్ను మన్నించి
విమలతపోవృత్తి వి[3]హరింప నాకు
సమయంబు వచ్చె మాసమయంబు వినుము
సమయజ్ఞ ! తా[4]మససమయంబు విడిచి
సమవర్తిభయమున సమయమొన్నడునుఁ
గావున ననుఁబంపు కరుణతో" ననుచు
నా[5]వసుధేశుచే ననుమతి వడసి
యప్పుడు తనరాజ్యమంతయు భక్తి
నొప్పించి సంతోషమొప్ప దీవించి
జనులెల్లఁ బొగడ విశ్వామిత్రుతోడ
వ[6]నమునకేఁగె నవ్వసుధేశ్వరుండు.

—: సీత మరల గంగాతీరమునకుఁ జనఁ గోరుట ; అందులకు శ్రీరాముండు సమ్మతించుట :—

సా[7]కేతనగరిలో జనకజతోడఁ
గాకుత్స్థవంశుఁ డాకాంతు రెట్టింప
సకలజనానందసామ్రాజ్యలీల

1. క. నీకు మాన్యుఁడగాని నిత్యుండనైతి
2. ఖ. నాకొక చనువిచ్చి నన్ను మన్నించి
3. ఖ. విహరింపు నాకు
4. క. తాపససమయంబు విడిచి.
5. క. నావసుధీశుచే ననుమతిఁ బడసి
6. క. వనముల కరిగె.
7. క. ఖ. సాకేతపురిలోన

చెందమ్మివిరుల నెచ్చెలికానితో[1]టి
పొందుగాఁ దూర్పునఁ బొ[2]డమెఁ జందురుఁడు.
ఆదినినుండి రామాధిపుకీర్తి
కా[3]దు చంద్రునిఁ జూడఁ గలశాబ్ధి యెగసెఁ
గానినాఁడల్ల యా[4]కసమున మకర
మీ[5]నకర్కటములు మెలఁగుటఁ గలుగు
నా[6] దిశాంగనల గంధానులేపనము
కాదు మందాకిని క్రమ్మరఁ బుట్టెఁ
గా[7]ని నాఁడేల యా గగనరంగంబు
తానొప్పె విష్ణుపదంబను పేర,
అదటఁ బ్రాలేయ మఖిలంబు నిండెఁ
గాదెల్లవిరహులఁ గ[8]మలారి కప్పెఁ
గాని నాఁడేల యీగతివన్నె తఱిఁగి
యానతవదనమై య[9]బ్ధినిఁ దూలు
ననఁ బొగడ్తకు నెక్కు నచ్చవెన్నెలలు
కనుఁగొని సకలలోకంబులు నిండె. 230

1. క, తోడి.
2. క. బొడిచె.
3. క. కాదు చందురుఁ జూడఁ గలశాబ్ధి యొగసె.
4. యాకసమున నమర
5. క. మీనకర్కటములు మెలఁగెనాల్గకల
6. క. ఆదిశాంగనకు గంధాలేపనమున
7. క. కాని నాఁడేల యీ గగనగంధంబు
8. క. కమలారి నవ్వె.
9. యబ్జని.

అప్పుడేకతమున నవనిజ విభునిఁ
దప్పక చూచి హ[1]స్తంబులు మొగిచి
"నిజబలసంపన్న ! నిత్యప్రసన్న !
ర[2]జనీచరాద్రీంద్ర ! రఘురామచంద్ర !
పరికించి నన్ను నా[3]బాల్యంబుఁ దొడఁగి
కరు[4]ణ రక్షించితి కాకుత్థ్సనాథ !
మదిలోన నాకు నీమ[5]న్ననవలనఁ
గొ[6]దలేక కోర్కులు కొ[7]నసాగుచుండు
వేడుకయ్యెడు జా[8]హ్నవీసమీపమునఁ
గూడి య[9]మ్మునిసతిగోష్ఠి వర్తింప"
న[10]నిన జానకివాక్య మారావణారి
విని నవ్వుమొంతయు వెరఁగంది పలికె.
" ఇదియేమి పలికితి విందీవరాక్షి !
మది[11]లోన నీకోర్కి మానదే యింక
దురితశేషమున మిత్రులపొందు విడిచి

---

1. ఖ. హస్తంబుల.
2. క. రజనీచరారేంద్ర. ఖ. రజనీచరాజేంద్ర
3. క. నీబాల్యంబుదొడరి.
4. క. కరుణరక్షిస్తివి కాకుత్థ్సనాథ!
5. ఖ. మన్ననీవలయు.
6. ఖ. కొదవలె కోర్కులు.
7. క. కొనసాగుచుండ
8. క. జాహ్నవీతీరభూమి.
9. క. గూడి యమ్మునిపత్నిగోష్ఠి వర్తింప.
10. క. అనిన జానకిమాట నారావణారి.
11. క. మదిలోనకోర్కెను మఱచియుండగను. ఖ. మదిలోన మఱచియామా

పరమాపదలఁ బొంది పదునాలుగేండ్లు
మును దండకారణ్యమున నుండి పుణ్య
మున రా[1]జ్యసుఖలీల మోదింపఁగలిగె,
వనజాక్షి! యిప్పుడావనవాసవాంఛ
మన[2]ములోపల నీకు మానదే యకట!
నీమాట వృథ కాదు ని[3]జమగుఁగాక
యీమనోరథమున కేమికారణమొ!
యని చాలచింతించి యవనితనూజఁ
గనుఁగొని రేపు గంగాతీరమునకు
ని[4]న్నుఁ బంచెదనని నిజముగాఁబలికి
యన్నరనాయకుండటు గన్ను మో[5]గిచె.

—: శ్రీరాముఁడు చారులమూలముగాఁ బ్రజల వర్తనమునుఁ దెలిసికొనుట :—

చనుదెంచి మూఁడవజామున విభునిఁ
గని యాప్తచారులేకతమున మ్రొక్కి
యవధరింపుము రామ! అఖిలోకధామ!
రవికులాంబుధిసోమ! రాజసుత్రామ!
దేవ[6]ర నిత్యకీర్తిప్రతాపములు

1. క. రాజ్యసుఖమును.
2. క. మనసులోపల నీకు మానుట దగదే
3. ఖ. నిజమగుఁగాని.
4. క. నిన్నుఁబంపెదనని నిజముగా బలికె.
5. క. మోడ్చె.
6. క. దేవరకీర్తినిత్యప్రతాపములు. ఖ. దేవరసత్యకీర్తిప్రతాపములు,

భూవలయంబునఁ బొగడంగ[1]నొప్పు
నినుఁ గొనియాడంగ నేరవు శ్రుతులు
ననిన[2] మాబోంట్లకు నలవియే" యనఁగ
జన[3]నాథుఁడయ్యాప్తచరులవాక్యములు
విని యంతఁ బోవక వేర్వేరఁ బలికె.
"ప్రజలవర్తనము లేపరిపాటి యి[4]పుడు?
నిజమెఱింగింపుడు నేఁడు[5] మాతోడ"
నావుండు వా[6]రలన్నరనాథుఁ జూచి
"భూవర! శక్యమే పొగడంగమాకు
నిది నిక్కమీపురి నెల్లచందములఁ
ద్రి[7]దశకోటికి దిశాధికు లెల్లవారు
ననిమిషహితకరులగు పుణ్యజనులు
నన[8]వరతక్షమాయుతన బాడబులు
పక్షపాతంబునఁ బారని ద్విజులు
వీక్షింప నీ[9]పురి విప్రులందఱును
నతిభూతి నొప్పి యా[10]వ్యాసక్తి మెఱసి

1. ఖ. నోపు
2. క. అనఘ! మాబోంట్లకు నలవియే తలఁప.
3. క. ఖ. జననాథుఁడాయాప్తచరుల వాక్యములు.
4. యపుడు.
5. ఖ. నాతోడ,
6. క. ఖ. వారలానరనాథుఁ జూచి.
7. క. త్రిదశకోటికిమహాధికులైనవారు.
8. ననవరతపక్షమాహితులైన బలులు.
9. క. నీయూరి.
10. క. యాయితశక్తి మెఱసి. ఖ. యార్యశక్తి మెఱసి

కలుగదీపురి శరత్కాలంబుపోలె
క[1]డుఁ గ్రిందుపడియె దిగ్గజములన్నియును
నడవులపాలయ్యె న[2]ద్రివర్గంబు
నరనాథ ! నీపట్టణంబునఁ గలుగు
కరులకుసాటి లోకంబులఁ గలదె
బలభేదితురగంబు పైపైనె తిరుగు
వెల[3]వెలనై గతి వెల్పులే యనుచు
భూవరచంద్ర ! నీపుటభేదనంబు
మావులలో న[4]శ్వమాత్రంబు లెనయు
నిచ్చలుఁగంటికి నిద్దుర లేక
పచ్చికఁ గొ[5]ఱక చేపట్టునన్నైన
ధ[6]రణీశ ! తానెంత దల్లక్రిందైన
సు[7]రధేనువెనయె యిచ్చోట గోవులకు
వినురామ ! నీవేలు విశ్వంబునందుఁ
గనుఁగొన దోషంబు గ[8]లుగ దింతైన
నే[9]మేమి ? చెప్పెదు మిటమీఁద నీకు
భూమీశ!'' యనిన నప్పుడు రాముఁడనియె. 270

---

1. కడు గీడుపడియెడి గజములన్నియును
2. క. నద్రివర్గములు.
3. క. వెలవెల్లనైగతి వేల్పులమనుచు.
4. క. నశ్వమాత్రమే యనఁగ.
5. గొఱుకు చేపట్టునన్నైన.
6. క ధరణిలోనెంతయుఁ దల్లక్రిందైన
7. క. సురధేనువే యన నిచట గోవులకు.
8. క. కలుగ దింతైన.
9. క. నేమని వినిపింతు నిటమీఁద మీఁకు. ఖ. నేమని చెప్పుదు మిటమీఁద నీకు

ధా[1]త్రీశ ! యర్ధరాత్రంబున నొక్క
చిత్రంబుఁ గనుఁగొంటిఁ జెప్పనచ్చెరువు.

—: అపవాదభీతుఁడగు శ్రీరాముఁడు సీతను
వనముల వదల నిశ్చయించుట :—

ఈ[2]పురిలోఁ దగవేది యంతయునుఁ
గో[3]పించి యొకరజకుని కులకాంత
వెలు[4]వడి యిలువీడి వీథిఁబోఁ దండ్రి
నిలయంబునకు వచ్చె నెలఁత యొక్కతెయు
దేవ ! యచ్చట నాల్గుదినములు నిలువ
నావెలందుకతండ్రి యాత్మఁజింతించి
"యొలనాఁగ పుట్టినయింటనే యునికి
దలఁప శాస్త్రమునకుఁ దావిరుద్ధంబు.
న[5]ది కులదూషణియై నిందఁదెచ్చు
గది[6]యింతు (నిపు[7]డునే) గతితోడ దీని
మలినతఁ బాపెదు మాకులంబునకు
మలి[8]నతఁ దెచ్చె నీమానిని యకట !

1. క. ధాత్రీశ ! యీయర్ధరాత్రంబు నొక్క.
2. క. యీపురికడవీథియందొక్కనరుఁడు.
3. క. కోపించి రజకుఁడు తనకులకాంత.
4. క. వెలివెడలి యిలు వెడలి వీడిపో తండ్రి.
   ఖ. వెలువడి యిలువీడి వింటివో తండ్రి.
5. క. అధికుల.
6. క. అరి యింతులకు దొడ్డయవగతి యనఁగ.
7. ... ... ... ... ... ...
8. క. మలినతఁ దెచ్చెనే మానిని యకట !

కావున మనయింటఁ గాంతయిట్లున్నఁ
బోవదీ యపకీర్తి భూమండలమున”
ననిపల్కి తనతమ్ములందఱుఁ గొలువఁ
జనుదెంచి రజకుఁడాజలజాక్షిఁ గొ[1]నుచు
నా[2]మెయిఁ గడుభీతయగు తనూజాత
జా[3]మాతకడ నిల్ప జగదేకనాథ!
అప్పుడు కోపించి యల్లుండు మామఁ
దప్పకచూచి హ[4]స్తంబెత్తి పలికె.
“తెఱకువమాలి దైత్యునియింటఁ
జెఱనున్న సతిఁదెచ్చి చేఁబట్టినట్టి
యా[5]రామ విభుఁడనే యకట! నే”నన్న
నా[6]రసి నోరెత్తఁడయ్యె నొక్కఁడును
విన[7]రాని యామాట విని చాలుమాసి
కొని రామ! నీ[8]యాః కుందితి మాత్మ
బలసితాఁ బెక్కుయా[9]పంబు లెవ్వాఁడు
నిలిపె భా[10]గీరథీనిమ్నగాంతముల

1. క. గూడి.
2. క. అమ్మెయిత... యగుమహీజాత
3. క. జామాత కది చెప్పె జగదేకనాథ!
4. క. హస్తము లెత్తి పలికె.
5. క. ఆరామవిభుఁడన యకట! దురాత్మ.
6. క. అరసి నోరెత్తనై యొక్కరుండు.
7. వినగాని యామాట విని చాలుమాసి. క. వినరానిమాటలు వినిచాలుమాసి.
8. ఖ. నీయాజ్ఞ.
9. క. పాపంబు లెవ్వాఁడు.
10. క. భాగీరథీనిమ్నగాంత్యముల,

యను వారివాక్యంబు లారామవిభుఁడు
విని[1] యప్పుడెంతయు వేదనఁబొంది
యూరసి తనతోడ నటము[2]న్న వేగు
వారు చెప్పిన జనవాదంబు తెఱఁగు
నం[3]తయు నెఱిఁగించి యనుజన్ములార!
"విం[4]త లీవార్తలు వింటిరే మీరు
ఖ[5]లులచేఁ దగ శ్రుతి కలియుగవేళఁ
బలుమాఱు దూషింపఁబడినచందమున
నొకట నొచ్చెము లేక యు[6]న్నట్టిసీత
యకట! లోకులచేత నా[7]డికపడియె,
భవభీతుఁడగు యోగిభావంబులోన
వివరించి మ[8]మతఁ బోవిడుచుచందమున
నప[9]వాదభీతుఁడనైన నాచేత
విపులాతనూజాత విడువంగబడియె."
అని రామచంద్రుఁ డిట్లాడు వాక్యముల
విని తమ్ములెంతయు వే[10]దనఁబొంది

1. వినియప్పుడింతయు.
2. నటమున్నవేగు. క. నటమున్నువేగు. ఖ. నటయున్నవరులు.
3. క. నంతయువింటిరె యనుజన్ములార!
4. క. వింతవార్తలు నేఁడు వింటిరే మీరు.
5. క. ఖలుచేతమస్తుతి కలియుగవేళ.
6. క. యుండిన సీత, ఖ. యుండియు సీత.
7. క. ఖ. నారడిఁ బడియె.
8. క. మమతతో.
9. క. నపవాదభీతుండనైతి నే ననుచు.
10. ఖ. వేదనఁబొంది.

నె[1]దురుచెప్పఁగవలదేల యీతలఁపు?"
అని పల్కుచుండంగ నాగ్రహంబెత్తి
యనియె శ[2]త్రుఘ్నుఁడాయవనీశుఁ జూచి
"వినురామ! యిట్లు గావించెదవేని
యనుమానమేటికి నసువుల విడుతు
జననాథ! నీచేతఁ జచ్చినవాని
కనిమిషత్వము కల్గు నది నిజంబరయ
ధరణీశ! నీసహోదరులైన మమ్ముఁ
బోరిగొని చావులబుద్ధులు వినుము,
యర్కకులేశ! వాలమ్ములకంటెఁ
గర్క[3]శమైన నీకఠినవాక్యముల
నెల్లజనంబులహృ[4]దయముల్ మిగులఁ
జొ[5]ల్లులు వోయెనో! చిత్తంబు కాదు
యీ[6]కింవదంతికి నిందకుఁ బొందు
కా[7]కుండు టెఱుఁగవే కాకుత్స్థనాథ!
ప్రసవకాలము సమీపంబైన వేళ

---

1. పెదురుచెప్పఁగఁ గలడేల యీతలఁపు.
   క. యెదురుచెప్పఁగఁగలదె యేలయీతలఁపు
   ఖ. యెదురు చెప్పఁగనేల యేలయీతలఁపు.
2. క. శత్రుఘ్నుఁ డయ్యవనీశుతోడ.
   ఖ. శత్రుఘ్నుఁడు యవనీశుతోడ.
3. క. కర్కశమైన దీకఠినవాక్యములు
4. క. హృదయంబులెల్ల.
5. జల్లులు.
6. క. నీమహిదంతికి ముంతికిఁబొందు.
7. క. గాకుండుటెఱుఁగుదు కాకుత్స్థనాథ!

వెసఁ దెంపుమై సీత విడువఁజూచెదవు
భా[1]వింప వృద్ధుల బాలుర సతుల
నేవెం[2]ట దూషింపఁ డెట్టి దుర్మతియు
నటుగాక నినుఁబాసి యవనితనూజ
యె[3]టుల బ్రాణముప[4]ట్టు? నినకులాధీశ!
యే[5]ణశాబకనేత్రి యీసీతఁ బాసి
ప్రా[6]ణముల్ మేనిలోఁ బదిలంబులగునె"
అనిన శత్రుఘ్నువా[7]క్యములకు రాముఁ
డను[8]జవర్గముతోడ నల్లనఁ బలికె,
"పా[9]యుదు నేమైనఁ బ్రాణంబులైన
వే[10]యేల? మిమ్మైన విడుతునే ననిన
సడి[11]కి నోడిన యేను జగతీతనూజ
విడుచుట యిదియెంత వి[12]స్మయంబరయ" 390

---

1. క. భావించి వృద్ధులు బాలలు సతుల
2. క. నేవెంటదూషింపు నెట్టిదుర్మతులు.
3. ఖ. యెట్లుఁబ్రాణముఁబట్టు
4. క. బట్టు.
5. యేణశాకజనుతయీ సీతఁబాసి ఖ. యేణశాబనేత్రి.
6. క. ప్రాణంబు మేనిలో ధరియింపఁగలదె.
7. క. వాక్యము విని రాముఁ
8. క. దనుజవర్గములలో నల్లనం బలికె
9. క. పాయుదు మిమ్మైనఁ బ్రాణంబులైన.
   ఖ. పాయుదు నేనైనఁ బ్రాణంబులైన.
10. వేయేల మిమ్మైన విడుతునే నైన.
11. క. సడికి నోడితినేని జగతితనూజ.
    ఖ. సడికివనేను యాజగతితనూజ.
12. ఖ. విస్మయంబయ్యె.

"ఈ[1]తేరి హయముల నిపుడు వేపఱవు"
మనవుండు సారథి యారాజత[2]నయుఁ
గనుఁగొని నివ్వెరఁ గడుఁదూలి పలికె.
"ఇత్తరి లక్ష్మణ! యీ తురంగముల
చిత్తమే నెఱుఁగుదుఁ జెప్పెద వినుము
కళ్లెం[3]బు రాగివాగలు కశాహతియుఁ
బె[4]ల్లైన ఝుంకెయు బెరయించునపుడు
సరసుఁ డెక్కెడుచోట జవనాశ్వములకు
నిరుమూఁడు చో[5]టుల నేపారుబుద్ధి
యనిలోన నడు[6]రేయి నసిమోక్షణమునఁ
జనిచని తాఁకుచో స[7]రసాన్నరచన
హా[8]రులకుఁ గల్గు నీవైదుచోటులను
ని[9]రుపమజ్ఞానంబు నృపవంశచంద్ర!
జ్వా[10]రయోగమున మూర్ఛసంఘటనమునఁ
దుర[11]గంబులకు భీతితోఁచునీరెంట

1. క. నీతేరుహయముల నిపుణతఁ బనుపు
2. తనయ. ఖ. సుతుని.
3. ఖ. గళమున రాగివాగెలగళాహతులు
4. క. వెల్లని ఝుంకెలు. ఖ. బెల్లైన.
5. క. చోట్లను.
6. క. నడురాత్రియను మోక్షణమున. ఖ. నడురాత్రియసు మోక్షణమున.
7. క. శిరసున్నరచన.
8. క. హారులకుఁ గణఁగునీయారుచోటులను.
ఖ. హారులకుఁగల్గు నీయేడుచోటులను.
9. ఖ. నిరతవిజ్ఞానంబు నృపవరచంద్ర!
10. క. జరయోగమున.
11. తురగంబునకు భీతితోఁచెను రెంట.

నభి[1]షేకమొనరింప నర్చింపఁ దనకు
వి[2]భుఁడు పట్టముఁగట్టి విను నివాళింప
నవతృణాగమభూషణప్రాప్తులందు
న[3]వ్వఁ దేజులకు ముదమూరుచోటులను
దురమున రిపునికైదువులచే రౌ[4]తు
కరచరణాదివైకల్యంబు లేక
తనకంటె ము[5]నుపడఁ దావానిఁ జూచి
యినవంశ! నగువాజి యీయొక్కచోట
ననలంబు మృత్యుశస్త్రాస్త్రసంకటము
తనకు నొందినచోటఁ దను వేఁడునపుడు
నర[6]నాయకారోహణంబులగతుల
బెరయుచోఁ బట్టెడ బిగియించువేళ
నాహవక్షోణిలో నదరు ధైర్యంబు
వా[7]హనంబులకు నవ్యప్రదేశముల
శర[8]ముతాఁకున వీరచయవీక్షణమున
బి[9]రుదాంకకాహళభీషణధ్వనులఁ

1. క. నభిషేకమొనరించి యర్చింపఁదనకు.
2. క. విభుని పట్టముఁగట్ట విను నివారింప.
3. క. నవ్వఁదేజులకు ముదంబారుచోటులను.
4. రవుతు
5. క. మునుపాడఁదానునుఁజూచి.
6. క. నారయకారోహణంబులగతుల
7. క. వాహనంబులకు జనప్రదేశంబు.
8. క. చనిచోటతాఁకు నక్షణమీక్షణమున.
9. క. బిరుదారకాహళభీషణధ్వనుల.

జతురుఁ డె[1]క్కెడిచోట జనియించుఁ బులుక
తతి[2] నాల్గుచోటులఁ దగు వాహములకు
నను[3]చితవిధమున నస్థానఘాత
మునఁ బాడచారుండు మొ[4]త్తినచోట
జర[5]యెత్తివచ్చుచోఁ జరణాక్షిహాని
సరసాత్మకుఁడుగాని ప[6]రుఁడెక్కలేఁడు
పోరికిఁ జనకున్నఁ బూజలేకున్న
వా[7]రువ మెనిమిదివంకల వగచు
వి[8]భుఁగన్నచో నాజి విహరించుచోట
శుభము నాయకునకు సూచించునపుడు
కల[9]గన్నచోఁ దనకాలక్రమంబుఁ
దెలియుచో గోడిగ దృ[10]ష్టించునెడనుఁ
బరిణమించినఁ గట్టుపట్టు డగ్గరిన
ధర[11]ణీశచంద్ర! సైంధవరత్నములకు

---

1. క. జతురుఁడెక్కెడుచోట.
2. క. తతి నాల్గుచోటులఁ దగు హయములకు
3. అనుచితవిధమున నాస్థానఘాత.
   క. అనుచితక్రమమున నతినికిఁదెలియ
4. క. మ్రొక్కినచోట.
5. జరయెత్తి.
6. జనుఁడెక్కుతఱిని
7. వారువమెనిమిది.
8. క. విభుఁగన్నచో వాజి విహరించుచోట.
9. క. కలఁగన్నచోటు నాకాలాత్మంబు.
10. క. దృష్టించునపుడు
11. క. ధరణీశచంద్రుని శౌర్యరత్నములు.

నెనిమిది చోటుల[1] నేపారు నుబ్బ
జనియించుఁ జెప్పెద సకలంబు వినుము.
తనపతిఁ దె[2]గడుచోఁ దర్కింపఁ దన్నుఁ
గొనియాడుచో రాతు కూలకము[3]న్న
తా[4]నేలఁ బడుచోటఁ దనమేన నొక్క
యా[5]నంబు కలుగుచో నుర్వీశతిలక!
తనకు గో[6]డిగ సముద్భవమైనచోట
నన[7]ఘాత్మ! వీనికి నైదింటలజ్జ
యా[8]యశ్వరత్నంబు లెఱిఁగి వర్తించు
నా[9]యవనీశ్వరుండనిఁ గాంచు జయము,
అనుచితక్రమమున కరుగంగ వలసె
నను[10]జాలి నీతేరి హరులాత్మదూఱి
యెఱిఁగినవాఁడవై యేలరా యురక
తఱిమెదు సూతుండ! ధర్మమే నీకు
న[11]క్కటా! జానకియాలజడిఁ జూచి

---

1. క. హేషారవంబు
2. క. గెడయుచోఁ దర్కించురిపుని.
3. క. మున్న.
4. క. తా నేలఁబడుఁగాక తనమేన నొక్క.
5. క. యానంబుగలిగిన నుర్వీశచంద్ర!
6. గొళిగ.
7. క. యనఘాత్మ! తేజరైదింట లజ్జ.
8. క యీయశ్వహృదయంబు నెఱిఁగివర్తించు.
9. క. నాయవనిపాలుఁడనిఁ గాంచు జయము.
10. క. ననఁజాలవీరీతి హరులాత్మఁ దెలిసి.
11. క. అక్కడ జానకి యలమటఁ జూచి.

వలదు పో[1]వకుమని వారించుకరణిఁ
జలియించు నా[2]నాధ్వజంబులు సమరె.
చనుచోట ముం[3]దఱ జనకనందనకు
విన వచ్చె జంబూకవి[4]కృతనాదములు,
కలఁ[5]గుచు లేళ్లు మార్గము దాఁటిపోవఁ
దో[6]లఁగక పొడచూపె దుష్టోరగములు,
ఆ తేరు పలుమాఱు నట్టిట్టువ[7]డియె,
సీతకు నదరె దక్షిణాలోచనంబు
నాదుర్నిమిత్తంబులన్నియుఁ గాంచి
వైదే[8]హి పలికె దేవరునితోనపుడు.
"ఈ[9]యపశకునంబులిన్నియుఁ గంటి
నేయె[10]డ నిటమీఁద నేమికాఁగలదో!

---

1 క. పోవకుమంచు.
2. క. నానాధ్వజంబుల నమరె.
3. ముందట.
4. ఖ. విద్రుతనాదములు.
5. కలఁగుచు లేళ్లు మార్గముగాఁటి పరచె.
క. కలఁగుచులేళ్లు మార్గముదాఁటిపరిచె.
ఖ. కలఁగుచు లేశమాత్రము దాఁటిపోవ
6. క. తొలఁగక పొడచూపె దుష్టోరగంబు,
ఖ. నొలఁగక పొడచూపె దుష్టోరగములు
7. క. వడియె. ఖ. నట్టిట్టుబడియె.
8. ఖ. వైదేహి పలికెనావరుసతోనపుడు.
9. క. యీ యపశకునంబులిన్నియు.
ఖ. యీయపశకునంబులెన్నియుఁ.
10. క. నియ్యెడ నిటమీఁద నేమికాఁగలదో.
ఖ. నీయడ నిటమీఁద నేమికారణము.

యాభరతాగ్రజుఁడఖిలభూప్రజలఁ
బ్రాభవంబున మించి పాలించుగాత!
కలయు మండోదరికన్నీట లంకఁ
బలుమాఱుఁ ద[1]డిపె నేపార్థివోత్తముఁడు
చర్చిం[2]ప దివిజుల సంతాపవహ్ని
నార్చు[3]నావిభుఁడు కృతార్థుఁడౌగాక!
నాకునై సకలవానరకులోత్తముల
జోకకుఁ దెచ్చె నేసూర్యవంశజుఁడు
యతఁడు నాప్రాణేశుఁడభిరామమూర్తి
వితతసత్కీర్తుల విలసిల్లుగాత!"
అనియిట్లు బలుకుచు నాందోళపడుచుఁ
జనిచని ముందఱ జగతీతనూజ
నా[4]రంగపూగపున్నాగహింతాళ
పారిజాతాశోకపనసఖర్జూర
సాలవాటికల ద్రాక్షామంటపములఁ
గేళిదీర్ఘికలనుఁ గృతకశైలములఁ
జక్రకారండవసారసహంస
చ[5]క్రమంబుల మహాసైకతస్థలుల
సరసుల వలపించు సరసుల దివ్య

1. క. దడిపిన పార్థివోత్తముఁడు.
2. క. చర్చించి.
3. క. నార్చనవిభుఁడు.
4. క. నారదపూగ. ఖ. నారంగపుంగ.
5. క. చక్రమంబుల ధరసైకతస్థలుల.
ఖ. చక్రమంజళవరసైకతస్థలుల,

పుం[1]జభూత్కృతికర్ణపుటభయంకరము
నగు యరణ్యముఁ జొ[2]చ్చిరంత; వైదేహి
బె[3]గడు నచ్చెరువునుఁ బెనఁగొనఁ బలికె.
"సౌమిత్రి! మునులయాశ్రమములిచ్చోట
నేమకో! పొ[4]డగాన మెఱిఁగింపు నాకుఁ
గా[5]న నిందలి మునికాంతల మునుల
సూ[6]నులఁ బటువేషశోభనాకృతులఁ
దమ్ముఁ[7]డ! యగ్నిహోత్రంబులవలనఁ
గ్రమ్మెడు పొ[8]గలేల కానంగరావు?
దావాగ్నిశిఖలచే దరికొన్నతపులుఁ
దీవలుఁబొదలును దృష్టింపఁబడియె.
వినఁబడుచున్నవి విహగనాదములు
వినఁబడవేలకో! వేదఘోషములు
యారణ్యకులవీరు నాగుణాధారు
నా[9]రామచంద్రుని నారామభద్రు

---

1. పుంజభూత్కృత.
2. క. ఖ. జొచ్చియంత వైదేహి.
3. క. బెగడ నచ్చెరువునఁ బెనఁగొనఁ బలికె.
   ఖ. బెగడ నచ్చెరువుగాఁ బెనఁగొని పలికె.
4. క. పొడగాన వెఱిఁగింపు నాకు. ఖ. పొడగాన నెఱిఁగింపు మాకు.
5. క. కొన నెయ్యెడ.
6. సూనులు పటువేషశోభనాకృతులు.
7. క. తమ్ముల యగ్నిహోత్రంబులవలన.
8. క. పొగలేవి.
9. క. నారాచచంద్రుని నారామచంద్రు.
   ఖ. నారాజచంద్రుని నారాఘవచంద్రు.

ధర్మాత్ముఁ బాసి యీ[1]తరినున్న పాప
కర్మురాలికి నేల ? కానంగవచ్చు
మునివరకాంతల మునికుమారకుల
మునుల నాశ్రమముల మునికులోత్తముల
పుణ్యాత్ములకుగాక పుణ్యాశ్రమములు
పుణ్యహీనుల కేల ? పొడగానవచ్చుఁ
బ[2]తిఁ బాసివచ్చిన పాపిష్ఠ నాకుఁ
గ్రతుపరంపర లేల ? కానంగవచ్చు
ఘనపుణ్యవతులకుఁగాక నా కేల ?
వినవచ్చుఁ జెప్పుమా వేద[3]నాదములు"
అ[4]నిన జానకిమాటలవనీంద్రసుతుఁడు
విని కంపమునఁ బొంది వే[5]దననొంది
గ[6]రుసుమీరిన వెల్లికరణిఁ గన్నీరు
కురియంగఁ బలికె డగ్గు[7]త్తికవెట్టి.
" అల్ల[8]దే ముందఱ నాశ్రమస్థలము
మెల్లనే చనుమింక మేదినీతనయ !

1. క యీదరి.
2. క. పతిఁ బాసి యిటువచ్చి పాపిష్ఠినైతి
3. క. వేదఘోషములు.
4. క. అనిన జానకిమాట యాలక్ష్మణుండు.
5. వేదనబొంది.
6. ఖ. గురుతు.
7. క. డగ్గుత్తికపెట్టి.
8. క. అల్లదే ముందట నాశ్రమభూమి,

సడి[1]కిమాలిన రామచంద్రుచే నీవు
వి[2]డువంగఁబడి తెల్లవిధముల నిజము
కావుననిన్ను 'నిక్కడ డించిరమ్ము
వేవేగ' నని పంచె విభుఁడు నన్నిపుడు
మేదినీశ్వరునాజ్ఞ మి[3]గులనావశము
కాదేమిసేయుదుఁ గల్యాణమూర్తి!
ఆయో[4]ధనంబున నసువులు విడిచి
పోయిన నెమ్మది పోవంగనీక
యనుకూలశత్రుఁడై యనిలనందనుఁడు
ననుబ్రతికించె నోనళినాయతాక్షి!
నీకు[5]భక్తుండనై నేను నిన్నిపుడు
యీ[6]కాననలనుఁ ద్రోచి యేఁగుచున్నాఁడ
నా[7]యట్టి నీచుఁడున్నాఁడె యీయుర్వి
నేయు[8]గంబుల" నంచు నేడ్చుచుఁబలుక

---

1. క. సడికినోడిన రామచంద్రుచే నీవు
ఖ. సడికినోడిన రామచంద్రునిచేత.
2. విడువంగఁబడు తెల్లవిధములనిజము.
క. విడువంగఁబడి తెల్లవిధముల నీవు.
3. క. మీరంగరాదు. ఖ. మీర నావశము.
4. క. ఖ. ఆయోధనంబుల.
5. క. నీకుభక్తుండనై నేను యిపుడు.
ఖ. నీకు భక్తుఁడనైన నేను నిన్నిపుడు.
6. యీకానలనుఁ ద్రోచి యెరుఁగుచున్నాఁడ.
క. యీకానలోఁద్రోచి యరుఁగుచున్నాఁడ.
7. క, నావంటినీచుఁడు వున్నాఁడె యుర్వి.
8. క. యేయుగంబుల నని యేడ్చుచుఁబలికె.

జానకి యిపుడు మూర్ఛనుఁ బాయుగాత!"
అని లక్ష్మణుఁడు వల్క నప్పుడాసీత
ఘనమూర్ఛఁ దెప్పిరి కనువిచ్చి చూచి
"మునుదండకారణ్యమున నన్ను విడిచి
చనినచందంబున సౌ[1]మిత్రి! యిపుడు
యి[2]ట్లు ఘోరాటవి యిటఁ నన్ను విడిచి
యె[3]ట్లు వోయెదవు కాళ్లెట్లాడు నీకు?
మఱఁది! నా[4]కూరిమి మఱఁదులందెల్ల
మఱువక రక్షించు మఱఁదివి నీవు
యావిరాధునిచేత నగపడ్డ దండ
కావనంబున నన్నుఁ గా[5]చితివీవ
పరమపావనుఁడవై ఫల[6]మూలజలము
నరసిపెట్టి[7]తి నాకు ననఘాత్మ! నీవ
సై[8]కంబులగు పర్ణశాలలు నీవ
కై[9]కొని చేసితి కడువిచిత్రమున

---

1. సౌమిత్రి ! యపుడు. క. సౌమిత్రి ! నీవు.
2. యెల్ల ఘోరాటవి. ఖ. యిట్టిఘోరాటవిలో నన్నువీడి
3. యెట్లు వోయెదవు కాళ్లెట్లాడె నీకు.
   క. యెట్లు బోయెదు కాళ్లుయెట్లాడు నీకు.
   ఖ. యెట్లువోయెదవు కాళ్లాడెనే నీకు
4. క. నాకూర్మి.
5. క. గాఁచితివి నీవు
6. ఫలమూలజనులు.
7. క. పెట్టితివీవ.
8. క. సైకతంబుగఁ బర్ణశాలలు నీవు.
9. క. కైకొనిసేయుచు కడువిచిత్రముగ

ననుపమజయధాముఁడగు రాము నెదుర
గొ[1]నయ మెక్కిన విల్లుఁగొని నీవు వెనుకఁ
గాఁ[2]గ నాపదఁగడ తేరి కొంత
దైవం[3]బు గలిగెఁగదా! యని యుండ
ననదఁగావలసె నేఁడాదిగా నాకు
ని[4]నకులోద్భవ! యెవ్వరిటమీఁద దిక్కు?
రాముండు న[5]న్నపరాధంబు లేక
యీ[6] మహాటవిఁ ద్రోఁచె నెఱుఁగఁగల్గియునుఁ
దన[7]యందె పలుకునుఁ దలఁపుఁ గర్మంబు
ననిచి యెల్లప్పుడు నాకువర్తించు
సతతంబు తనపాదజలజంబుఁ దక్క
నితరంబు లక్ష్మణ! యె[8]న్నఁడు నెఱుఁగ
వెలిదమ్మి రేకులవి[9]ధమున నొప్పు
తెలిగన్నులును మించుఁదేఱుదంతములు
చారుకుండలములు సహజప్రసాద

---

1. క. గొనయమెక్కుడి విల్లుగైకొని నీవు వెనక.
2. క. గావంగ నాపదల్ కడ తేరెఁ గొంత.
3. క. దైవంబు నాకుఁ గలిగెఁగదా యనియుంటి
4. క. నినకులోత్తమ! యెవ్వరిటదిక్కు నాకు
5. ఖ. నన్నపకారంబులేక.
6. క. యీమహాటడవిలో నెలమిఁ ద్రోయించె.
   ఖ. యీమహాటవిఁ ద్రోఁచె నెఱుకగల్గియుఁ.
7. క. తినయందుఁ బలుకులు తలఁపు ధర్మంబు
8. క. యే. నెన్న డెఱుఁగ.
9. క. విధమూల.

కారుణ్య[1]ములు నలంకారంబుగాఁగ
సాం[2]ద్రహాసంబులఁ జంద్రికాపూర్ణ
చంద్రబింబముఁబోలు జగతీశుమో[3]ము
నెన్నడకో! చూతు నేభంగినైన
నన్న! లక్ష్మణ! యిట్టి యడవిపాలైతి,
కా[4]కపక్షముతోడఁ గౌశికు వెనుక
నాకునై మిథిలకు నాఁడు నీతోడఁ
జనుదెంచి ఫాలలోచనువిల్లు విఱిచి
నను[5] విడిపింప వానరసేనఁ గూడి
వనధి బంధించి రావణుఁ జంపి నన్నుఁ
గొని[6]వచ్చె రాముఁడాకూర్మి యెట్టిదియొ!
యేమ్రాఁ[7]గు వోడగన్న నేనంచు జీరి
తా[8]మ్రానుపడి మఱిఁ దప్పక చూచు
నట్టి రాముఁడు నన్ను నడవిఁ ద్రోయించె
నిట్టుం[9]డె నాభాగ్యమేమనవచ్చు
నింతమాత్రముఁ బొందదీనోపమతనిఁ
జింతింప నాతొంటిచేతయే కాని 580

1. క. కారుణ్యమును నలంకారంబుగాఁగ.
2. క. చంద్రహాసంబుల.
3. క. మొంగము
4. క. కాకపక్షములతోఁ గడుఁబిన్ననాఁడు
5. క. ననువిడిపించె.
6. క. గొనివచ్చె రామునికోర్కె యెట్టిదియొ.
7. యేమ్రాను వోడగన్న యేనంచు జీఱి.
   క. యేమాను బోడగన్న యేమంచి జీరి.
8. క. తామానువడియున్నఁ దప్పక చూచి.
9. నిట్లుండె.

సౌమిత్రి! యత్తలచరణాబ్జములకు
నా[1]మారుఁగా మ్రొక్కి నాపాటుఁ జె[2]ప్పు
మ[3]డవినుండియును మీయడుగులే తలఁతుఁ
గ[4]డుభక్తి మతి నెల్లకాలంబులందుఁ
గాననంబునఁ బూర్ణగర్భిణి య[5]నక
మా[6]నవనాథుఁ డీమాట్కి నన్నునిచె
నని[7] విన్నపము సేయు మడిగినయపుడు
పనివడ నావిన్నపంబుగా నీవు"
అని యిట్లుబల్కుచు నవనిజ మఱియుఁ
ద[8]నరెడు ఘనమూర్ఛ ధరణిపై నొరగి
తెలిసి లక్ష్మణుఁ జూచి దీనాస్యయగుచు
నె[9]లుఁగొక భంగిఁగా నిట్లని పలికె.
"ఆరావణునితమ్ముఁడగు విభీషణుఁడు
చేరి పం[10]చినపని సేయుచునుండు

---

1. ఖ. నామారుగాఁ జెప్పి మ్రొక్కి నాపాటుఁ జెప్పు.
2. క. జెపుమ.
3. క. యాడ వుండినను మీయడుగులే తలఁతు.
4. క. గడుభక్తితో నెల్లకాలంబునం:గ ఖ. గడుభక్తిమై నెల్లకాలంబునందు
5 ఖ. బూర్ణగర్భిణియైన.
6. క. మానవనాథుఁడు మాడ్కి నను విడిచె.
ఖ. మానవనాథుఁ డిమ్మాడ్కి నన్ననిచె.
7. క. ాని విన్నపము సేయుమనియెరామునకు.
ఖ. నని విన్నపముసేయు మరిగినయపుడు.
8. క. ఖ. తలఁకెడు పెనుమూర్ఛ.
9. క. నెలుఁ గొకభంగిగా నేడ్చుచుఁ బలికె.
ఖ. నెలుఁగొన్న భంగిఁగా నిట్లనిపలికె.
10. క. పంచినపని సేయుచుండఁగను.
ఖ. పంచినసేవ సేయుచునుండ.

న[1]న్నఁ జంపిన క్రూరుఁడైన సుగ్రీవుఁ
డె[2]న్నఁడుఁ దనయాజ్ఞ నెడపకుండఁగను.
నీకర్మమున కేల? యినకులాధీశుఁ
డీకృపామూర్తి నిన్నే[3]ట్లు? వుత్తెంచె
వా[4]రిట్టి సేఁతకు వలఁతురుగాని
నేరుతువే నీవు నిర్ద[5]యాత్ముఁడవె
పొమ్ము లక్ష్మణ! నిన్నుఁ[6]బొందు శోభనము
నెమ్మి రాఘవుఁడేలు నిజపురంబునకు
నీ[7]కు సేమముతోవ నీవు వేగంబె
పోకున్నఁ గాకుత్థ్సపుంగవుండలుగు"
ననుమాట విని బాల యడ[8]లి లక్ష్మణుఁడు
వనితా[9]మతల్లికి వలగొనివచ్చి
తల[10]వాంచుకొని వల్కెఁ "దరుణి! నిన్నిచట

---

1. క. అన్ననుఁ జంపించి యాక్రూరుఁడైన సుగ్రీవు.
2. క. డెన్నడు తనవద్ద యొడపకుండఁగను.
ఖ. డెన్నడుఁ దనయాజ్ఞ నెడపఁగనుండు.
3. క. నిన్నేల బుత్తెంచె.
4. వా రిట్టి సేఁతకు వలఁతురుగాక.
క. వారిట్టిపనులకు వలఁతురుగాఁక.
ఖ. వారిట్టిసేఁతకు వలఁతులుగాక
5. క. నిర్దయాత్ముఁడవు.
6. క. నిన్నుఁ బొంద వాపదలు.
7. క. నీవు సేమముతోడ నీవు పోకున్న.
8. నడలులక్ష్మణుఁడు. క. నడరి లక్ష్మణుఁడు
9. క. వనితమాతల్లికి. ఖ. వనిత యాతల్లికి
10. క. తలవంచుకొని పల్కె.
ఖ. తలవాంచుకొని పల్కె తల్లి! నిన్నిచట.

గను[1]చూపుకోలఁదిఁ గేకడవంగ నతఁడు
చని[2]న నాజానకి జగతిపైఁ ద్రెళ్లి
యొ[3]క ముహూర్తము బుద్ధినొందకయుండె.
అ[4]కట! భూపాలక! యంత లక్ష్మణుఁడు
నరిగి జాహ్నవిదాఁటి యతిదీనుఁడగుచుఁ
బు[5]రిఁ జొచ్చె నప్పుడు భూపుత్రి యచట

—: ఘోరారణ్యమున నొంటిదై సీత వాపోవుట :—

న[6]డవిలోపల బాలహరిణంబె పోలె
య[7]డలుచు జనకజ యనియె నొక్కతెయు,
"తొ[8]లుబామునం దెట్టి దురిత మెవ్వరికిఁ
దలఁ[9]చితినో! కదా దైవంబు యేను
జ[10]నకుని పుత్రినై జనలోకవిభుని
వనితనై నా[11]గారవంబెల్లఁ బొలియ

1. క. కనుచూపుకోలఁదిని నడువంగ నతఁడు.
ఖ. కనుచూపుకోలఁదికి కడువంగ నతఁడు.
2. క. ఖ. చనుటయుఁజూచి యాజానకిద్రెళ్లి.
3. క. వొదలన పెనుమూర్ఛ వొక్కింతఁ దెలిసి.
ఖ. దళముహూర్తము బుద్ధి నొదయకయుండె.
4. క. అకట! భూపాలకుండంత లక్ష్మణుఁడు.
5. క. పురిఁ జొచ్చెనప్పుడాభూపుత్రి యిచట.
6. క. అడవిలోపలి బాలహరిణాక్షిబోలె.
7. క. నడలుచుఁ దనలోన నొక్కతెయపుడు
ఖ. నడలుచుఁ దనలోన ననియెనొక్కతెయు.
8. తొల్లిజన్మంబుల దురితమెవ్వరికి. ఖ. తొల్లిబాముల దిట్టి దురితమెవ్వరికి.
9. క. తలఁచితినో కాక దైవమా! యనుచు
10. క. జనకునిపుత్రినై రామజనకలోవిభుని.
11. క. నాగౌరవంబెల్లఁ బొలియ ఖ. నాగారవంబెల్లఁ బొలయ

నధిక వేదనకు లోనై పాపజాతి
విధిచేత నిచ్చోట విడువంగఁబడితి
బలుమృగంబుల కగపడితి" గాకనుచు
నలు[1]దిక్కులనుఁ జూచి నళినాక్షి మ[2]ఱియు
"నీల్మతుఁడు నన్ను నిచ్చోట విడిచి
భూలోకపతిఁ గానఁబోయెనే యకట!"
యనుచుఁ గప్పినమూర్ఛ నవనిపైనొ[3]రగెఁ
దని[4]కిన భయమునఁ దరళాయతాక్షి.
రమణివేదనఁ జూచి రాయంచగములు
కమలనాళములపైఁ గొంకులుమాని
వాపిరి యెలుఁగెత్తి వాపోవఁదొణఁగె,
భూవరోత్తమచంద్ర! పొడము వేదనల
(మృగములు కదు[5]పులు మేఁతలు మఱచి
పొగలుచు బు[6]రబుర పొక్కంగఁదొణఁగె,
తఱచుగాఁ జెద[7]రిన తమకలాపముల
నెఱయంగఁ గన్నుల నీళ్లను వెడలఁ) *
దమయాటలటుమాని ధరణిజఁ జూచి

---

1. నలుదిక్కులులు జూచి.
2. క. యపుడు.
3. క. ఖ నొరిగి.
4. క. తలఁకెడు భయమున. ఖ. దానికి భయమున.
   * ఈరెండు పద్యములు మాతృకలోనివికావు.
   క. ఖ. గ్రంథములలోనివి.
5. ఖ. కదపులై.
6. ఖ. పురపురపొక్కుచునుండె.
7. ఖ. బెదరిన తరుకలాపములు.

సతులు మెచ్చఁగఁ ద[1]దాశ్రమవనాంతములఁ
గతిపయదినములఁ గడుపుచునుండె.

—: కుశలవజననము :—

తలఁపు మోదమునొందఁ దనగర్భమునకు
నె[2]లలోలిఁ దొమ్మిది నిండె; నిండుటయు
శుభలగ్నమున రాత్రి సు[3]దతి యచ్చోట
నభిమానవతి సీత యమడలఁ గనియె.
తనుఁజేరి వృద్ధకాంతలు ప్రమోదమున
నొనరించిరందఱు ను[4]పచారవిధులు
ముదమంది యటనున్న మునికాంతలెల్లఁ
గద[5]లి యేతెంచిరాకల్యాణిఁ జూడ
బాలురతేజంబు ప్రబలమై పర్ణ
శా[6]లాంతరము సముజ్జ్వలముఁ గావించెఁ
దెలి[7]వొందె నాలుగుదిశలు నాకసముఁ
గల[8]య వీతెంచె సుగంధవాయువులు

---

1. క. తదాశ్రమముప్రాంత్యమున.
2. క. ఖ. నెలలు తొమ్మిదియును నిండె నిండుటయు.
3. క. సుదతిభాగ్యమున.
4. క. నుపవాసవిధులు.
5. క. గదలి యేతెంచిరి కల్యాణికడకు.
   ఖ. గదలి యేతెంచి రాకల్యాణికడకు
6. శాలాంతరము నుజ్జ్వలంబు గావించె,
   క. శాలాంతరమును సముజ్జ్వలము గావించె,
7. తెలివొంది నాలుగుదిశలు నాకసము.
8. క. గలయ నేతెంచె సుగంధవాయువులు.

కయ్యంబువేడుకఁ గ[1]డలొత్తి యురక 140
రథములు గిరులు చక్రములు సానువులు
రథి[2]కులు శిలలు సారథులద్రిచరులు
కరు[3]లు కుంజంబులు ఘంటికావళుల
నర[4]యు నామ్రోఁతలే యళుల నాదములు
కరములు దండశూకంబులు మెఱయఁ
దొరఁగెడు మదములందుల మరందములు
హయములు పుండరీకాదులు సుభట
చయము లత్యున్నతసాలసంఘములు
గిఱికొన నెత్తిన కేలుశాఖలును
తఱ[5]చు రత్నాంశు లాదావాగ్నిశిఖలు
ఘన[6]శస్త్రములు కంటకంబులు గాఁగఁ
దనరారు శత్రు[7]ఘ్నుదళమను నడవిఁ
బలుదెఱంగుల లవప్రళయమారుతము
కలయ నొక్కటఁ జూపకట్టుగాఁ గూల్చె.

---

1. కడలెత్త నురక. ఖ. కడలెత్తి నురక.
2. రథములు శిలలు సారధిర లద్రిచరులు.
3. క. కరులు కుంజంబులు ఘంటలైయూర్పు.
ఖ. కరులు కుంజంబులు ఘంటలై యొప్ప
కరులుగుఱ్ఱంబులు ఘంటికావళుల.
4. క. రరయ మ్రోంతలైయె నాదములు.
ఖ. అలరు నామ్రోఁతలే అలులనాదములు.
5. తరుణరత్నాంశులు దావాగ్నిశిఖలు.
6. క. ఘనశస్త్రచయములు కంటకంబులును.
7. క. శత్రుఘ్ను దళమును నడివి.
ఖ. శత్రుఘ్ను దళమ నేటడవి,

నంద[1]ఱు గొనకొనినట్లుగాఁ దిరుగ
నెన్ని[2]నరీతి భద్రేభంబు నూట
నిన్నూ[3]టఁ దురగంబు నేనూట భటుని
నూ[4]ఱు సారథులను నుగ్గునుగ్గాడి
పాఱఁ[5]గ నావేయిభ్రమములలో నెందుఁ
బొడవడకుండ నేర్పున లా[6]ఘవంబుఁ
క[7]డిమియు మీఱ నొక్కటఁ దూపులేయ
మెఱ[8]సి చూపఱచూడ్కి మిఱిమిట్లు గొనఁగఁ
గొఱవిఁద్రిప్పిన తెఱంగున సం[9]చరించు
కౌశికశిష్యుని గాదిలిసుతుఁడు
కౌశికవిద్యకుఁ గడుజాణఁడనఁగఁ
దూ[10]ణీరపేటికఁ దొడ్తోన వెడలు

---

1. క. నందరంగగొనియట్లుగాదిరిగి
2. క. యెన్నినరీతి భద్రములునూఱు.
3. క. యిన్నూటఁదురగంబు లేనూఱుభటులు
4. నూఱునూఱు రధినుతలీలఁగాండి.
   క. నూరుసారథులను ధరనుగ్గునుగ్గాడి.
   ఖ. నూఱునూఱుల రథికులనట్లుగొండి.
5. వారకనాదియభ్రభవములోనేడు
   క. పాఱంగవేయి భద్రనాగముల
6. క. లాఘవమున. ఖ. లాఘవమును.
7. క. కడిమియుమీర నేర్పునఁదూపులేయ.
8. క. మెఱసెఁజూపరమాడ్కి.
9. ఖ. సంచరింప.
10. క. తూణీరపెట్లకుఁ దోడ్తోనవెడలు.

గర్భంబులోపలఁ గదలక యున్న
యర్భకుండునుఁ బోలె యాసేనలోన
బలుమంచు విఱియించు భానుఁడో! యనఁగ
బలునారసముల సబ్బలములఁ బ[1]ఱపె,
వెండియు నా[2]సేన విడువక యతని
నొండొండఁగవిసి మహోగ్రవేగమునఁ
జండగదాకుంతశక్తినారాచ
భిండివాలాదుల బెట్టడరింపఁ
గ[3]నలి బాలుఁడు వట్టికసవుపై వడుచు
వన[4]పావకుఁడువోలె వడి నేపు రేఁగి
బలు[5]మంటలుమియు నంబకములఁదొడిగి
బ[6]లములఁ జెండాడ బాహుగర్వమున 570
మొనసి పైకొని వీరముఖ్యులందఱునుఁ
గనలిపోవక మత్తకరులఁ గొల్చియును
హరులఁ దోలియు మహాహావవీరవరులఁ
బురికొల్పియును రథంబులఁ బఱపియునుఁ
గొందఱు వీరులుక్కున నే[7]పు రేఁగి

---

1. బరపి.
2. నాలోన.
3. క. కనలిపావకుపట్టి కసవుపైనడుచు.
4. క. వనపావకునిబోలె.
5. క. బలుదుగ్రరవముల బాణముల్ తొడిగి.
6. క. బలములఁ జెండాడి బాహువర్గమున.
7. క. క్రొవ్వుమీరి.

తతులకు దక్షిణల్ తని[1]యంగ నిచ్చె
తనకీర్తిచంద్రికల్ తతియొల్ల నిండ
జ[2]నలోకచంద్రుండు జగమేలుచుండె;
సము[3]దగ్రమగు ప్రజాతతియుమా యాగాంత్య
సమ[4]యంబునం దవశ్యంబగుం గాన
నదికారణంబుగా నాహవంబయ్యెఁ
ద్రిదశేంద్రసుతునకు దినమణిసుతుకు
శశికులతిలక! యా[5]సమరంబుఁ జూడఁ
గుశరాములకుబోలె ఘోరమై తోఁచె. 1280

—: కథోపసంహారము :—

తనయులకును గ[6]న్నతండ్రికి కలిగె
నని యని యొనఁగింపఁడయ్యె వాల్మీకి
అది మీకుఁ జెప్పితినని సూతుఁడపుడు
ముదమొప్ప శౌ[7]నకముఖ్యుల కనియె
"ని[8]ప్పుడు యీకథ వీనరోత్తములు

1. తనియంగనిచ్చె. ఖ. తనియంగనోపఁగి.
2. ఖ. జనలోకనాథుండు.
3. సముదగ్రమగు ప్రజాతతియమగానిత్య
ఖ. సముదగ్రమగు ప్రజాతతియనయాగాంత్య
4. సమయంబునం దవశ్యంబుగాఁగ
ఖ. సమయంబునం దవశ్యంబుగాన.
5. ఖ. యాసమయంబుచూడ.
6. గన్నతండ్రిచేఁ గలిగె.
7. శౌనకమునులకు ననియె.
8. ఖ. యిప్పుడు యీకథ నీనరోత్తములు

